
# నవభూమి

జిల్లా అనుబంధం

16 జూన్ ,2025 సోమవారం పేజీలు:5

www.epaper.navabhoomi.in

## సహాయనిధి పథకం
# సరళతరం చేయాలి

◆ నిధి మంజూరు పరిమితిని ప్రభుత్వం ఎత్తివేయాలి

◆ ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



**కొత్తగూడెం జూన్ 15 నవభూమి ప్రతినిధి:** అత్యవసర పరిస్థితిలో సొంత ఖర్చులతో ప్రైవేటు ఆస్పత్రుల్లో వైద్యం చేయించుకున్న పేద వర్గాలకు ప్రభుత్వం ద్వారా అందించే ముఖ్యమంత్రి సహాయనిధి పథకాన్ని ప్రతి ఒక్కరు అందుకునే విధంగా సులభతరం చేయాలని, పథకం అమలులో జరుగుతున్న జాప్యాన్ని నివారించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు ప్రభుత్వాన్ని కోరారు. ముఖ్యమంత్రి సహాయనిధి పథకానికి దరఖాస్తు చేసుకున్న 84మంది లబ్దిదారులకు రూ.32.25 లక్షల విలువచేసే చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో జరిగిన కార్యక్రమంలో అయన అందించారు. ఈ సందర్భంగా ఏర్పాటైన సమావేశంలో కూనంనేని మాట్లాడుతూ ఇప్పటివరకు నియోజకవర్గంలో 1505మందికి రూ.3.16కోట్ల విలువచేసే చెక్కులు అందించామని, 800 మందికి పంపిణి రావాల్సివుందన్నారు. మరో 310మంది రోగులకు నిమ్స్ ఆస్పత్రి ఎల్వోసీ ద్వారా ముందస్తు వైద్య ఖర్చులు మంజూరు చేయించడం జరిగిందని తెలిపారు. సిఎంఆర్ఎఫ్ దరఖాస్తుదారులు కొన్ని ఆస్పత్రులు ఇబ్బందులకు గురిచేస్తున్నాయని, ప్రాథమిక ఆమోదం విషయంలో తీవ్ర జాప్యం చేస్తున్నారని, కొన్ని ఆస్పత్రుల యాజమాన్యాలకు ఈ పథకంపై ఎలాంటి అవగాహన లేకపోవంతో దరఖాస్తుదారులు నష్టపోవాల్సి వస్తోందని, వీరిపై ప్రభుత్వం చేర్యాలకు సిఫారసు చేయాలని కోరారు. నిధి మంజూరులో ప్రభుత్వం పరిమితి విధించడం సరికాదని తక్షణమే పరిమితి ఎత్తివేసి పూర్తి బిల్లును చెల్లించాలని కోరారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, జిల్లా సమితి సభ్యులు వాసిరెడ్డి మురళి, వి పూర్ణచందర్ రావు, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీనివాస్, నాయకులు యూసుఫ్, ధర్మరాజు, రామారావు, అప్పారావు, కూచిపూడి జగన్ తదితరులు పాల్గొన్నారు.

## ఏజెన్సీ జర్నలిస్టులు
# సంఘటితం కావాలి

■ భద్రాచలంలో జర్నలిస్టుల అలయ్ బలయ్

**భద్రాచలం జూన్ 15 నవభూమి ప్రతినిధి:** భద్రాచలం ఏజెన్సీలోని జర్నలిస్టులంతా సంఘటితం కావాలని సీనియర్ జర్నలిస్టుల కొండూరి రమేష్ బాబు పిలుపునిచ్చారు. భద్రాచలంలోని గిరిజన అభ్యుదయ భవన్లో ఆదివారం ఏజెన్సీ జర్నలిస్టులతో నిర్వహించిన అలయ్ బలయ్ కార్యక్రమంలో ఆయన పాల్గొని మాట్లాడారు. యూనియన్లు, ప్రెస్ క్లబ్లకు అతీతంగా పలువురు జర్నలిస్టులు ఈ కార్యక్రమానికి హాజరయ్యారు. ప్రస్తుతం ఏజెన్సీలో ప్రకృతి వనరుల విధ్వంసం ఎక్కువగా జరుగుతుందని,దీనిపై వృత్తిపరంగా ఎన్నో సవాళ్లను ఎదుర్కొంటూ జర్నలిస్టులు రిపోర్టింగ్ చేస్తున్నారని పేర్కొన్నారు. ఆపరేషన్ కగార్ వార్తలతో పాటు ఇసుక, గంజాయి, మట్టి, రేషన్ మాఫియా వార్తలను ధైర్యంగా కవర్ చేస్తున్న జర్నలిస్టులు వ్యక్తిగతంగా ఎన్నో సమస్యలను ఎదుర్కొంటున్నారని తెలిపారు. ఇలాంటి సమయంలోనే చేయి చేయి కలిపి జర్నలిస్టులంతా ఏకమై తమ సహచరులకు అండగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. వృత్తిపరంగా,వ్యక్తిగతంగా ఎదురయ్యే సవాళ్లను కూడా అధిగమించాలంటే ఐక్యతే ప్రధానం అన్నారు. నిరంతరం అలయ్ బలయ్ వంటి ఆత్మీయ సమ్మేళనాలు జరుపుకోవడం ద్వారా మనలో ఆత్మస్థైర్యం పెరుగుతుందని అన్నారు. వృత్తిపరంగా తోటి జర్నలిస్టులతోనే ఎదురయ్యే అసమానతలపై పలువురు జర్నలిస్టులు ఆవేదన వ్యక్తం చేశారు. ఇలాంటి వాటిపైనా సరైన పరిష్కారం కనుగొనే దిశగా భవిష్యత్లో జరిగే సమావేశంలో నిర్ణయం తీసుకుందామని, ఈసారి సమావేశంలో అందరి అలోచనలకనుగుణంగా ఒక కమిటీని ఏర్పాటు చేసుకుందామని జర్నలిస్టులు తీర్మానం చేశారు.



# రాజీమార్గం రాజమార్గం

## ఎస్పీ రోహిత్ రాజు



◆ లోక్ అదాలత్‌లో 5278 కేసుల పరిష్కారం

**కొత్తగూడెం జూన్ 15 నవభూమి ప్రతినిధి:** శనివారం జాతీయ మెగా లోక్ అదాలత్ సందర్భంగా భద్రాద్రి కొత్తగూడెం జిల్లాలోని అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో నమోదైన అండర్ ఇన్వెస్టిగేషన్, కోర్టు విచారణలో ఉన్న కేసులు (803), డ్రంక్ అండ్ డ్రైవ్, మోటార్ వెహికల్ యాక్ట్ కేసులు, ట్రాఫిక్ నిబంధనలు ఉల్లంఘించిన కేసులు (4009), ఈ-పెట్టి కేసులు, బహిరంగ ప్రదేశంలో మద్యం సేవించిన, తదితర కేసులు (466) మొత్తం 5278 కేసులు పరిష్కృతం అయ్యాయని ఎస్పీ రోహిత్ రాజు ఆ తెలిపారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ పోలీస్ అధికారులు, కోర్టు సిబ్బంది గత వారం రోజుల నుండి కేసులలో ఉన్న కక్షిదారులను స్వయంగా కలిసి రాజీ మార్గం రాజ మార్గమని, లోక్ అదాలత్ ద్వారా సత్వర న్యాయం జరుగుతుందని, ఇరు వర్గాలకు న్యాయం జరుగుతుందని అవగాహన కల్పించినందున ఈ కేసులు పరిష్కరించబడినాయని తెలిపారు. కేసుల పరిష్కారా నికి కృషి చేసిన జిల్లా పోలీస్ అధికా రులను, సిబ్బం దిని ఎస్పీ అభినందిం చారు. లోక్ అదాలత్ ద్వారా కేసుల పరిష్కారా నికి ప్రతిభ చూపిన అధికారులు, కోర్టు డ్యూటీ ఆఫీసర్లకు తగిన రివార్డులను అందజేయడం జరుగుతుందని అన్నారు. ఇందులో భాగంగానే జిల్లాలో నమోదైన 226 సైబర్ క్రైమ్ కేసులను పరిష్కరించి, కేసులలో నగదును కోల్పోయిన బాధితులకు 60,11,992 రూపాయల నగదును కోర్టు ద్వారా అందజేయడం జరుగుతుందని తెలిపారు.

# ప్రతిరోజు తల్లిదండ్రులను గౌరవించాలి

## ఎమ్మెల్యే జారె ఆదినారాయణ



**దమ్మపేట జూన్ 15 నవభూమి:** ఫాథర్స్ డే సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆదివారం తన తండ్రి సత్యనారాయణకు శుభాకాంక్షలు తెలిపి, ఆశీర్వాదాలు తీసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారాయణ మాట్లాడుతూ నాన్న అనేది కేవలం ఒక బంధం మాత్రమే కాదని, తండ్రి అంటే మార్గదర్శకుడన్నారు. తన జీవితానికి బలమైన పునాది వేసి, ఈ స్థాయికి నడిపించిన నాన్న కృషి మరువలేనిదన్నారు. ఈ రోజు నేను ప్రజాసేవలో ఉన్నానంటే ఆయన విలువలే నాకు దారి చూపించాయన్నారు. పిల్లలుగా తల్లిదండ్రులకు సేవ చేయడం మన మొదటి బాధ్యత అని వారికోసం ఈ ఒక్కరోజు ప్రత్యేకంగా జరుపుకోవడం కాకుండా ప్రతిరోజూ తల్లిదండ్రులను గౌరవించాలని ఆయన సూచించారు.

# రైతు నేస్తం ఈ కలెక్టర్

■ వ్యవసాయం అభివృద్ధి ఆయనకు రెండు కళ్ళు

4



**కొత్తగూడెం జూన్ 15 నవభూమి ప్రతినిధి:** రాష్ట్రంలో అత్యధిక గిరిజన జనాభా ఉన్న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గాజీతష్ వి పాటిల్ బాధ్యతలు చేపట్టి సోమవారం నాటికీ ఏడాది పూర్తవుతోంది. ఈ ఏడాదిలో ఆయన అనేక సంస్కరణలు తీసుకువచ్చారు. స్థానిక వనరుల వినియోగం, వ్యవసాయం లాభసాటిగా మార్చటం, రైతుకు లాభం చేకూర్చేందు కు చేపల పెంపకం, నీటి వనరు రక్షణ, నీటి మట్టం పెరిగేందుకు ఫార్మ్ పాండ్స్.. ఇలా జిల్లాలో పలు నతన కార్యక్రమాలు చేపట్టి రైతుల పట్ల తనకున్న ప్రేమను చాటుతున్నారు.

కలెక్టర్ నాయకత్వంలో భద్రాద్రి కొత్తగూడెం అభివృద్ధి బాటలో

## ఫాదర్స్ డే రోజున తండ్రిని కోల్పోయిన బిజెపి మండల అధ్యక్షుడు



**తల్లాడ, నవభూమి,15:** తల్లాడ గ్రామంలో నివాసం ఉంటున్న చల్లా కృష్ణ నీ గుర్తుతెలియని వాహనం ఢీకొని మృతి చెందాడు. ఎన్టీఆర్ కాలనీ సమీపంలో ఆదివారం రోజున ఈ దుర్ఘటన జరిగింది పోలీసులు తెలిపిన వివరాలు ప్రకారం చల్లా కృష్ణ 60 స0"వ్యక్తి టీవీఎస్ ఎక్సెల్ బైక్ మీద దేవరపల్లి జాతీయ రహదారి వెంట కొత్త నారాయణపురం గ్రామ సమీపంలో ఉన్న వ్యవసాయ పొలం దగ్గరికి వెళ్ళాడు కొద్దిసేపు తర్వాత తిరిగి తల్లాడవైపు వస్తుండగా తల్లాడ మండలం ఎన్టీఆర్ కాలనీ సమీపంలో గుర్తుతెలియని వాహనం. ఆ ఎక్స్ ఎల్ వాహనాన్ని ఢీకొట్టడంతో .చల్లా కృష్ణకు తలకు బలమైన గాయాలై అక్కడికక్కడే మృతి చెందాడు. ఈ విషయం తెలుసుకున్న పోలీసులు సంఘటన స్థలాన్ని చేరుకొని కేసు దర్యాప్తు చేస్తున్నారు.

## ప్రియాంక గాంధీ మాటలు నీటి మూటలేనా?

### సత్తుపల్లి జిల్లా హామీ అమలు కాదా..ఆసరా పెన్షన్లు పెంపు ఎప్పుడు: భీమిరెడ్డి పుల్లారెడ్డి



**సత్తుపల్లి, నవభూమి, జూన్ 15 :** ప్రియాంక గాంధీ ఇందిరాగాంధీకి మరో రూపం... నాటి తరం వారు ఆమెనే ఈమెగా గుర్తిస్తారు. ఇచ్చిన హామీలు కూడా నానమ్మలాకే అమలు చేస్తారని భావించి ఆమె చెప్పిన వారికే ఓటు వేసి అఖండ విజయం కట్టబెట్టారన్నారు. పద్దెనిమిది నెలలుదాటినా ఆ హామీ అమలుకు నోచుకోలేదన్నారు. అదే సత్తుపల్లి కేంద్రముగా జిల్లా ఏర్పాటు. అప్పటి ముఖ్యమంత్రి కల్వకుంట్ల చంద్రశేఖర రావు నూతన జిల్లాల ఏర్పాటు సమయంలో సత్తుపల్లి కేంద్రంగా జిల్లా ఏర్పాటు కావాలని రిలే దీక్షలు, ఆందోళన లు ఈ ప్రాంతంలో వెల్లువెత్తాయన్నారు. 2023 అసెంబ్లీ ఎన్నికల సందర్భంగా ఏఐసీసీ నాయకురాలు ప్రియాంక గాంధీ హామీతో ఆ ఆశలు మళ్లీ చిగురించాయన్నారు. అప్పటి ఎన్నికల ప్రచార సభల్లో గ్రామ, గ్రామాన ప్రస్తుతం ఉప ముఖ్యమంత్రి, మంత్రులుగా ఉన్న బట్టి విక్రమార్కు, తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లిని జిల్లాగా చేస్తామని ఓటర్లను నమ్మబలికారన్నారు. ఆదివారం ఆయన విలేకరులతో మాట్లాడుతూ బట్టి విక్రమార్కు, తుమ్మల నాగేశ్వరరావు సత్తుపల్లి నుంచి మర్లపాడు వరకు ర్యాలీ నిర్వహించి సత్తుపల్లి జిల్లా చేస్తామని ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీని వీరు కూడా మర్చిపోయారన్నారు. ఈ హామీని తక్షణమే అమలు చేయాలన్నారు. వృద్ధులకు ఇస్తామన్న 4000 రూపాయల ఆసరా పెన్షన్ తక్షణమే అమలు చేయాలన్నారు. రైతుబంధు రైతులకు ఇవ్వటం ద్వారా వ్యవసాయంగాన్ని బలోపేతం చేయాలన్నారు.

## ఆపరేషన్ కగార్‌ను ఆపాలి

**17న అఖిలపక్షం ఆధ్వర్యంలో చలో హైదరాబాద్ మహా ధర్నా**

**గుండాల మండల కేంద్రంలలో పోస్టర్ ఆవిష్కరణ**

**గుండాల జూన్ 15 నవభూమి:** అడవుల్లోని ఖనిజ నిక్షేపాలను, వనరులను కార్పొరేట్లకు కట్టబెట్ట చూసే ఆపరేషన్ కగార్ ను వెంటనే ఆపాలని, శాంతి చర్చల కమిటీ ఆధ్వర్యంలో జూన్ 17న హైదరాబాద్ ఇందిరా పార్క్ వద్ద జరిగే మహాధర్నాను జయప్రదం చేయాలని కోరుతూ ఆదివారం గుండాల మండల కేంద్రంలో అఖిలపక్షాల ఆధ్వర్యంలో పోస్టర్ను ఆవిష్కరించడం జరిగింది. ఈ సందర్భంగా అఖిలపక్ష నాయకులు మాట్లాడుతూ కేంద్ర ప్రభుత్వం కాల్పుల విరమణను ప్రకటించి మావోయిస్టు పార్టీతో వెంటనే శాంతి చర్చలు జరపాలని డిమాండ్ చేశారు. జూన్ 17న హైదరాబాదులో జరిగే మహాధర్నాకు ప్రజలు అధిక సంఖ్యలో కదిలి రావాలని విజ్ఞప్తి చేశారు. ఈ కార్యక్రమంలో సిపిఐ(ఎం-ఎల్)న్యూడెమోక్రసీ నాయకులు జిల్లా నాయకులు కొమరం సీతారాములు, అరెం నరేష్, పర్శక రవి, వజ్జ ఎర్రయ్య, సిపిఐ నాయకులు వాగబోయిన రమేష్, గడ్డం శ్రీను, కాంగ్రెస్ నాయకులు ఈసం పాపారావు, అబ్దుల్ నబీ, టిఆర్ఎస్ నాయకులు తెల్లం భాస్కర్, టి. రాము, గడ్డం రమేష్, గంగాధర నగేష్, తదితరులు పాల్గొన్నారు.



## టియుసిఐ రాష్ట్ర మహాసభలకై చలో నిజామాబాద్




**సత్తుపల్లి, నవభూమి, జూన్ 15 :** ఈనెల 21, 22 తేదీల్లో జరిగే ట్రేడ్ యూనియన్ సెంటర్ ఆఫ్ ఇండియా (టి యు సి ఐ) రాష్ట్ర ప్రథమ మహాసభలను జయప్రదం కోసం చలో నిజామాబాద్ కార్యక్రమం విజయవంతం చేయాలని సత్తుపల్లి సింగరేణి బెల్ట్ క్లీనింగ్ సమంత క్యాంప్ దగ్గర మహాసభ పోస్టల్ ఆవిష్కరణ కార్యక్రమం ఆదివారం జరిగింది. ఈ సందర్భంగా ప్రగతిశీల సింగరేణి కాంట్రాక్ట్ వర్కర్స్ యూనియన్ కొత్తగూడెం రీజియన్ అధ్యక్షులు అమర్లపూడి శరత్ మాట్లాడుతూ సంఘటిత, అసంఘటిత రంగాల్లో ఉన్న కార్మికుల అపరిష్కృత సమస్యల పరిష్కారం కోసం నూతన కార్యాచరణ నిర్మించుకునేందుకు ఈ మహాసభలను వేదికగా మలుచుకోవాలన్నారు. కనీస వేతనాల చెల్లింపు చట్టాన్ని రాష్ట్ర ప్రభుత్వం తుంగలో తొక్కిందన్నారు. ప్రతి ఐదు సంవత్సరాలకు ఒకసారి పెరిగిన ధరలకు అనుగుణంగా వేతనాలు సవరించాల్సి ఉంటుందన్నారు. కానీ ప్రభుత్వాలు గత 12 సంవత్సరాల నుంచి కనీస వేతనాలు జీవులను విడుదల చేయకపోవడం అత్యంత దారుణమైన విషయమన్నారు. రాష్ట్ర ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకున్న ఐదు జీవులకు కూడా నేటికీ గెజిట్ కాలేదన్నారు. అసంకటితి కార్మికులపై ప్రభుత్వాలకు ఉన్న సవతి ప్రేమను తేటతెల్లం చేస్తున్న సంఘటన అన్నారు. పెరుగుతున్న ధరలతో చాలీచాలని వేతనాలతో జీవిస్తున్న శ్రామికులు వర్గానికి తక్షణమే వేతనాలు పెంచాలన్నారు. ఇందుకు అవసరమైన జీవోను విడుదల చేయాలని ప్రభుత్వం డిమాండ్ చేశారు.

### అమర్లపూడి శరత్

సంఘటిత, సంఘటిత రంగాలలో సుమారు 42 కోట్ల మంది కార్మికులు ఉన్నారు. కేవలం ఏడు కోట్ల మంది కార్మికులకే సామాజిక భద్రత కనీస వేతనాలు ఇతర చట్టాలు అమలు అవుతున్నాయన్నారు. మిగతా 35 కోట్ల మంది కార్మిక వర్గం చాలీచాలని జీతాలతో జీవితాలు వెల్లదీస్తున్నారన్నారు. తెలంగాణలో సింగరేణి, బిడి, భవన నిర్మాణ, గ్రామపంచాయతీ, కేజీబీవీ, మున్సిపాలిటీ, హమాలి, ఆటో మోటార్స్, అంగనవాడిలో ఆశ వర్కర్లు, మిషన్ భగీరథ, ప్రభుత్వ, ప్రైవేటు హాస్పిటల్ వర్కర్స్ తో సంఘం నిర్మాణాలు కలిగి ఉన్నాయన్నారు. వారి హక్కుల కొరకు పోరాటం నిర్వహిస్తున్నామన్నారు. రెగ్యులర్గా కార్మికులకు వేతన ఒప్పందాలను చేస్తున్నామన్నారు . గత శతాబ్ద కాల ఉద్యమాన్ని సమీక్షించుకొని భవిష్యత్ కార్యాచరణ రూపొందించుకోవడం కోసం టియుసిఐ మొదటి మహా సభ నిజామా బాద్ లో నిర్వహిస్తున్నామన్నారు. కార్మికుల పాల్గొని విజయవంతం చేయాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో కట్ల ప్రసాదు, శ్రీనివాస్, సురేష్, రమేష్,శ్రీను, రామకృష్ణ తదితరులు పాల్గొన్నారు.

### డిగ్రీ కళాశాల భవనాల మరమ్మతులకు

## ఎమ్మెల్యే కూనంనేని శంకుస్థాపన

**కొత్తగూడెం జూన్ 15 నవభూమి ప్రతినిధి:** నియోజకవర్గంలోని ప్రతి ప్రభుత్వ విద్య సంస్థ, వసతి గృహాలలో సకల సౌకర్యాలు కల్పించి విద్యార్థులు, వైద్యసిబ్బంది ఇబ్బందులు తొలగించేందుకు కృషి చేస్తున్నామని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. మండల పరిధిలో శ్రీ రామ చంద్ర డిగ్రీ కళాశాలలో రూ.35లక్షల పంచాయతీ రాజ్ నిధులతో చేపట్టనున్న భవనాల మరమ్మతు పనులకు ఆదివారం కూనంనేని శంకుస్థాపన చేసి మాట్లాడారు. గత పాలకులు ప్రభుత్వ విద్యను నిర్లక్ష్యం చేశాయని, ఎలాంటి సౌకర్యాలు కల్పించకపోవడంతో పేద విద్యార్థులు విద్యకు దూరమయ్యే పరిస్థితులు నెలకొన్నాయని, ఈ పరిస్థితులను అధిగమించి విద్యాసంస్థలను బలోపేతం చేసేందుకు ప్రేత్యేక ద్రుష్టి సారించామని తెలిపారు. ప్రతి గ్రామంలో అంగన్వాడీ కేంద్రాలకు సొంత భవనాలు, ప్రభుత్వ విద్యసంస్థల్లో అదనపు తరగతి గదులు, ప్రహరీ గోడలు, విద్యుత్, త్రాగు నీరు, ఇతర మౌలిక సదుపాయాలు కల్పించేందుకు కృషి జరుగుతోందని, ఇప్పటికే వివిధ పథకాల్లో మంజూరైన నిధులను పెద్దమొత్తంలో విద్యాసంస్థలకు కేటాయిస్తున్నామని తెలిపారు. సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఎంపిడివో అంకుబాబు, ప్రిన్సిపల్ డాక్టర్ సి పద్మ, ప్రొఫెసర్ పూర్ణచందర్ రావు, విద్యుత్



శాఖా ఏఈ రఘురామయ్య, స్థానిక నాయకులు పెదబాబు, కూచిపూడి జగన్, పూనెం శ్రీను, కంచర్ల జమలయ్య, భూక్యా శ్రీను, గౌస్ పాషా, కృష్ణ, మిర్యాల రాము, లగడపాటి రమేష్, రామారావు, దేవరగట్ల రాంబాబు, హరి, మండే హన్మంతరావు, మంద వెంకటేశ్వర్లు, చారి, అఫ్సర్, అయూబ్ ఖాన్ తదితరులు పాల్గొన్నారు.

## డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క జన్మదిన వేడుకలు

**జూలూరుపాడు, జూన్ 15 (నవభూమి ప్రతినిధి)** మధిర నియోజక వర్గ శాసన సభ్యులు రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి, ఆర్థిక, విద్యుత్, ఇందన శాఖామాత్యులు మల్లు భట్టి విక్రమార్క జన్మ దిన వేడుకలు మండల కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఆదివారం ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ పార్టీ జిల్లా నాయకులు లేళ్ళ వెంకట రెడ్డి తో కలిసి మండల అధ్యక్షులు మాలోత్ మంగీలాల్ నాయక్ కేక్ కోసి శుభాకాంక్షలు తెలియజేశారు. ముందుగా ప్రధాన రహదారిలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు,అభిమానులు కేరింతలతో ప్రదర్శన నిర్వహించి బాణ సంచా కాల్చి ఆనందం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా నాయకులు మాట్లాడుతూ సంప్రదాయ కాంగ్రెస్ కుటుంబం నుంచి వచ్చిన భట్టి కాంగ్రెస్ పార్టీ అభివృద్ధి కోసం వారి కుటుంబం ఎనలేని కృషి చేశారని కీర్తించారు. తెలంగాణ రాష్ట్రంలో దశాబ్ద కాలం తర్వాత ఇందిరమ్మ రాజ్యం ఏర్పాటు కోసం సుదీర్ఘ పాద యాత్ర చేసిన ఘనత భట్టికే దక్కిందన్నారు. రాబోయే రోజులలో ప్రజా సేవలో మరింత ఉన్నత స్థాయికి ఎదగాలని ఆకాంక్షించారు. ఈ కార్య క్రమంలో మండల కాంగ్రెస్ పార్టీ నాయకులు, కార్యకర్తలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.



## బస్సు షెల్టర్లు ప్రారంభించిన ఎమ్మెల్యే కూనంనేని





**కొత్తగూడెం జూన్ 15 నవభూమి ప్రతినిధి:** వివిధ ప్రాంతాలకు ప్రయాణించే ప్రయాణికుల సౌకర్యార్థం భద్రాద్రి యాడ్స్ సంస్థ స్వచ్ఛందంగా బస్సు సెల్టర్లను నిర్మించి ప్రజలకు అంకితం చేయడం అభినందనీయమని, ఈ సంస్థను ఆదర్శనంగా తీసుకొని ఇతర సంస్థలు, ఆర్థిక స్తోమత ఉన్న ప్రతి ఒక్కరు తమ సేవా కార్యక్రమాలు విస్తృతంగా కొనసాగించాలని ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు అన్నారు. లక్ష్మీదేవిపల్లి మండల పరిధిలోని చాతకొండ క్రాస్ రోడ్డు, ఇల్లందు,పాల్వంచ క్రాస్ రోడ్డులో భద్రాద్రి యాడ్స్ సంస్థ నిర్మించిన మూడు బస్సు షెల్టార్లను ఆదివారం కూనంనేని ప్రారంభించారు. ఈ సందర్బంగా కూనంనేని మాట్లాడుతూ బస్సులకు వెచ్చివెండి ప్రయాణికుల ఇబ్బందులను గుర్తించి వారికి నీడ కల్పించాలనే సదుద్దేశంతో బస్సు షెల్టార్లను నిర్మించారని,వీటి నిర్వహణ భాధ్యత గ్రామపంచాయతీలకు, అధికారులకు ఉంటుందన్నారు. నియోజకవర్గ పరిధిలోని 13 ప్రధాన సెంటర్లలో బస్సు షెల్టర్ల నిర్మాణం కోసం నిధులు మంజూరయ్యాయని, త్వరలో నిర్మాణాలు చేపడతామన్నారు. కార్యక్రమంలో సిపిఐ జిల్లా కార్యదర్శి ఎస్ కె సాబీర్ పాషా, ఎంపిడివో అంకుబాబు, ప్రొఫెసర్ పూర్ణచందర్ రావు,విద్యుత్ శాఖా ఏఈ రఘురామయ్య, స్థానిక నాయకులు పెదబాబు, కూచిపూడి జగన్, పూనెం శ్రీను, గౌస్ పాషా, కృష్ణ, మిర్యాల రాము, లగడపాటి రమేష్, రామారావు,దేవరగట్ల రాంబాబు, హరి, మండే హన్మంతరావు, భద్రాద్రి యాడ్స్ సంస్థ వ్యవస్థాపకులు డేవిడ్ రాజు, నవీన్ రాజు తదితరులు పాల్గొన్నారు.

## ఉపముఖ్య మంత్రి భట్టికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపిన మంత్రి తుమ్మల

**హైదారాబాద్ జూన్ 15 నవభూమి** స్టేట్ బ్యూరో చీఫ్: జ్యోతిరావు పూలే ప్రజాభవన్ (ప్రగతి భవన్)లో విద్యుత్, ఆర్థిక శాఖ మరియు ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పుట్టినరోజు సందర్భంగా ఆయనకు రాష్ట్ర వ్యవసాయ, చేనేత, జౌళి శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు మర్యాద పూర్వకంగా కలసి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేశారు



### స్క్రూటినైజింగ్ కమిటీ మెంబర్‌గా

# సీనియర్ న్యాయవాది యర్రపాటి కృష్ణ నియామకం


**కొత్తగూడెం జూన్15 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ స్క్రూటినైజింగ్ కమిటీ సభ్యుడిగా కొత్తగూడెం బార్ అసోసియేషన్ సభ్యుడు, సినియర్ న్యాయవాది యర్రపాటి కృష్ణ ను నియమిస్తూ జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ ఛైర్మన్, జిల్లా జడ్జి వసంత్ పాటిల్ ఉత్తర్వులు జారీ చేశారు. ముగ్గురు సభ్యులు గల ఈ కమిటీలో కృష్ణ తో పాటు జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ యం.రాజేందర్, ప్రిన్సిపాల్ జూనియర్ సివిల్ జడ్జి కమిటీ సభ్యులు గా ఉంటారు.

నియమాకపు ఉత్తర్వులు అందుకున్న యర్రపాటి కృష్ణ మాట్లాడుతూ ఈ భాధ్యతలు ఇచ్చిన జిల్లా జడ్జి వసంత్ పాటిల్, జిల్లా లీగల్ సర్వీసెస్ అథారిటీ సెక్రటరీ యం.రాజేందర్ కు కృతజ్ఞతలు తెలిపారు. యర్రపాటి కృష్ణ నియామకం పట్ల కొత్తగూడెం జిల్లా బార్ అసోసియేషన్ అధ్యక్షుడు లక్కినేని సత్యనారాయణ, ఉపాధ్యక్షుడు జనపరెడ్డి గోపి కృష్ణ, కోశాధికారి కనకం చిన్ని కృష్ణ, న్యాయవాదులు జీయ ఉల్ హసన్, అంబటి రమేష్, మహమ్మద్ సాదిక్ పాషా, లక్కినేని దుర్గారావు, యోర్ర కామేష్, ఉప్పుశెట్టి సునీల్, దోడ్డ సామంత్, సంకుబాపన అనుదీప్, మారపాక రమేష్, వడ్లకొండ హరి, పగిడిపల్లి శ్రీకాంత్, షేక్ అంకుష్ పాష, థరావత్ రాధ కృష్ణా, తదితరులు హర్షం వ్యక్తం చేశారు.



# నియోజకవర్గ అభివృద్ధికి శక్తివంచన లేకుండా కృషి చేస్తా

**కొత్తగూడెం జూన్15 నవభూమి ప్రతినిధి:** కొత్తగూడెం నియోజకవర్గ అభివృద్ధికి శక్తి వంచన లేకుండా కృషి చేస్తా ఎమ్మెల్యే కూనంనేని సాంబాశివరావు హామీ ఇచ్చారు. సుజాతనగర్ మండలంలోని 33 షాది ముబారక్, కళ్యాణ లక్ష్మి చెక్కులను ఆదివారం ఎమ్మెల్యే లబ్ధిదారులకు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా నియోజకవర్గం శక్తివంచన లేకుండా కృషి చేస్తానని, మీకు మంచి తహసిల్దార్ నియమితులయ్యారని వివరించారు. షాదీ ముబారక్, కళ్యాణలక్ష్మీ లబ్ధిదారులను ఎమ్మెల్యే పేరు పేరున పలకరించి వారి వారి కుటుంబ యోగ క్షేమాలు అడిగి తెలుసుకున్నారు. కల్యాణలక్ష్మి, షాదీ ముబారక్ చెక్కులు సాంకేతిక సమస్యల వల్ల ఆలస్యం అయ్యాయని, ఎమ్మెల్యే వెంటపడి వాటిని సరిచేయించి, ఆదివారం పంపిణి చేసేలా కృషి చేశారని భూభారతి లో సుజాతనగర్ మండలం పైలట్ మండలంగా ఎంపిక అయ్యిందని మొత్తం 1800 దరఖాస్తులు వచ్చాయని తహసీల్దార్ వనమా కృష్ణ ప్రసాద్ చెప్పారు. వాటిలో 1600 సాదా బైనామా, వారసత్వం, కోర్ట్ కేసులు త్వరలో పరిష్కారం అవుతాయన్నారు. ఎన్నికలలో బదిలీ అయిన తహసీల్దార్ లు సొంత జిల్లాలకు వచ్చేలా ఎమ్మెల్యే కూనంనేని ఎంతో కృషి చేశారని ట్రెసా తరపున కృత్ఞతలు తెలిపారు. ఎమ్మెల్యే ను శాలువతో సత్కరించారు. కార్యక్రమంలో సహకార సంఘము అధ్యక్షులు మండే వీరహన్మంతరావు, ఎంపీఓ శ్రీనివాసరావు, పాల్గొన్నారు. ఎమ్మెల్యే వెంట సిపిఐ జిల్లా కార్యదర్శి సాబీర్ పాషా ఉన్నారు.


ఎమ్మెల్యే కూనంనేని సాంబశివరావు



## ఘనంగా ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు

**కొత్తగూడెం జూన్ 15 నవభూమి ప్రతినిధి:** రాష్ట్ర ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పుట్టిన రోజు సందర్భంగా ఎమ్మెల్యే జారె ఆదినారాయణ ఆధ్వర్యంలో ఆదివారం గండుగులపల్లి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ఘనంగా వేడుకలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే ఆదినారాయణ కేక్ కట్ చేసి నాయకులు అభిమానులు కార్యకర్తలతో కలిసి ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క కు పుట్టిన రోజు శుభాకాంక్షలు తెలిపారు. పేదల పట్ల ఆయనకు ఉన్న దయ,బడుగు బలహీన వర్గాల కోసం తీసుకుంటున్న నిర్ణయాలు ఎంతో గొప్పవని ఎమ్మెల్యే ప్రశంసించారు. ఈ పుట్టినరోజు ఆయనకు ఆరోగ్యం, దీర్ఘాయుష్షు ఇవ్వాలని, ఆయన మరెన్నో ప్రజాహిత కార్యక్రమాలను విజయవంతంగా చేపట్టే శక్తిని కలిగించాలని ఆ దేవుణ్ణి కోరుకుంటున్నానన్నారు.





## వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఆధ్వర్యంలో సేవాకార్యక్రమాలు





**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 15:** మండల వాసవి క్లబ్ ఇంటర్నేషనల్ ఎర్రుపాలెం ఆధ్వర్యంలో ఆదివారం పలుసేవా కార్య క్రమాలు నిర్వహించారు. తొలుత 2024- 25 సంవత్సరానికి ఉత్తమ ఆర్గానిక్ రైతు గా ఎన్నికైన మీనవోలు గ్రామానికి చెందిన కుడుముల వెంకటరామిరెడ్డికి మేమెంటో బహుమానము స్వీట్స్ ఇచ్చి చాలువతో సత్కరించారు.

## నీట్‌లో ర్యాంకు రాలేదని విద్యార్థిని ఆత్మహత్య

**వెల్దండ-నవభూమి:** ఇటీవల వెలుబడిన నీట్ ఫలితాల్లో మంచి ర్యాంకు రాలేదనే మనస్తాపంతో ఓ విద్యార్థిని బలవన్మరణానికి పాల్పడింది. ఈ ఘటన నాగర్ కర్నూల్ జిల్లా వెల్దండ మండలం నారాయణపూర్ గ్రామ పంచాయతీ పరిధిలోని తండాలో జరిగింది. తండాకు చెందిన ఇస్లావత్ పాండు, చిట్టి దంపతుల కుమార్తె శ్రావణి (19) హైదరాబాద్‌లో నీట్ పరీక్ష కోసం శిక్షణ తీసుకుంది. శనివారం విడుదలైన నీట్ ఫలితాల్లో ఆమెకు 720 మార్కులకు గాను 200 మాత్రమే వచ్చాయి. మంచి ర్యాంకు రాలేదనే మనస్తాపంతో ఆదివారం ఉదయం తల్లిదండ్రులు పొలానికి వెళ్లిన తర్వాత ఇంట్లో ఎవరూలేని సమయంలో ఉరి వేసుకుంది. శ్రావణికి రెండో ప్రయత్నంలోనూ నీట్‌లో మంచి ర్యాంకు రాకపోవడంతో ఆత్మహత్య చేసుకున్నట్లు స్థానికులు తెలిపారు.

# రైతు నేస్తం ఈ కలెక్టర్

**(1వపేజీ తరువాయి)**సాగుతోంది. పాలనలో తనదైన శైలితో ఉత్తమంగా, ప్రభుత్వ పథకాలను అమలు చేస్తూ, ప్రజలకు సేవలు అందిస్తున్నారు.

**నేటికీ ఏడాది:** 2024 జూలై 16న భద్రాద్రి కొత్తగూడెం జిల్లా కలెక్టర్ గా బాధ్యతలు స్వీకరించిన నాటినుండి జిల్లా అభివృద్ధికి వినూత్న కార్యక్రమాలతో శ్రీకారం చుట్టారు. పేద ప్రజలకు విద్య, వైద్యం, సంక్షేమ అభివృద్ధిపై ప్రత్యేక శ్రద్ధ పెడుతూనే.. ప్రభుత్వ పథకాలను పారదర్శకంగా. పకడ్బందిగా, సమర్ధవంతమైన పాలనను అందిస్తున్నారు. వ్యవసాయం, విద్య, వైద్య వ్యవస్థలపై ప్రత్యేక శ్రద్ధ వహిస్తున్నారు.

**వ్యవసాయ రంగంపై ప్రత్యేక దృష్టి మునగ సాగుకు ప్రోత్సాహం**

వ్యవసాయరంగం పై ప్రత్యేక దృష్టి సారించి రైతుల ఆర్థిక పరిస్థితిని మెరుగుపరిచేందుకు కలెక్టర్ వివిధ మార్గాలను అన్వేషించారు. దీనిలో భాగంగా ప్రత్యేకంగా మునగ సాగుకు ప్రోత్సాహం ఇస్తూ అనేక మండలాల్లో రైతులకు అవగాహన కార్యక్రమాలు నిర్వహించారు. మునగ సాగు ద్వారా తక్కువ పెట్టుబడి, అధిక ఆదాయాన్ని అందు కోవచ్చని రైతులకు తెలియజేస్తూ చైతన్యపరిచారు. మునగ సాగు వల్ల లాభాలు, మార్కెటింగ్ అవకాశాలపై అవగాహన కల్పించి రైతులను అధికంగా అభివృద్ధి పరిచేందుకు ఎంతగానో కృషి చేస్తున్నారు. రైతులు ఒకే పంటపై ఆధారపడకూడదని అంతర్ పంటల సాగు ద్వారా ఆర్థిక అభివృద్ధి చెందాలని తెలియజేస్తూ పెరటి కోళ్ల పెంపకం, తేనెటీగల పెంపకం, పుట్టగొడుగుల సాగు వంటి వాటిపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించి రైతులను చైతన్యవంతులని చేస్తున్నారు.

**చేపల పెంపకం తో మారుమూల గ్రామాల్లో వెలుగు**

చేపల పెంపకాన్ని కేవలం చెరువులకే పరిమితం చేయకుండా, వ్యవసాయ క్షేత్రాల్లోని ఫామ్ పౌండ్లలో (ఫామ్ పాంట్స్)చేపల పెంపకంపై ప్రత్యేక దృష్టి సారించారు. ఇది జిల్లా వ్యవసాయ విధానాల్లో సమగ్ర వ్యవసాయాన్ని (ఇంటిగ్రేటెడ్ ఫార్మింగ్) ప్రోత్సహించేందుకు తీసుకున్న వినూత్న నిర్ణయంగా నిలిచింది.

ప్రతి రైతు పొలం వద్ద ఏర్పాటు చేసిన నీటి సంరక్షణ గుంతలను కేవలం సాగునీటి ఉద్దేశానికే కాకుండా, చేపల పెంపకానికి ఉపయోగించాలనే ఆలోచనతో కలెక్టర్ కీలక మార్గదర్శకాలు జారీ చేశారు. దీని ద్వారా రైతులకు అదనపు ఆదాయం, ఆహార భద్రత,వ్యవసాయ ఖర్చుల్లో తగ్గుదల వంటి ప్రయోజనాలు కలుగుతాయని ఆయన విశ్వాసం వ్యక్తం చేశారు. వ్యవసాయ క్షేత్రాలలో అంతర్ పంటగా ఫామ్ పౌండ్ ఇళ్లలో చేపల పెంపకం ద్వారా ఆర్థికంగా అభివృద్ధి చెందవచ్చని పలు యూనిట్లను స్థాపించి నిరూపించారు.

**ప్రకృతి వ్యవసాయానికి నూతన చైతన్యం**

జిల్లాలో ప్రకృతి వ్యవసాయానికి నూతన దిశను అందిస్తూ, జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ స్వయంగా బయోచార్ తయారీని ఆచరణలో చూపించి రైతులకు ప్రేరణ ఇస్తున్నారు. సేంద్రియ పద్ధతుల్లో మట్టికి పోషకాలు అందిస్తూ దిగుబడులు పెంచే బయోచార్ తయారీ పద్ధతులపై ప్రత్యేక శిక్షణా కార్యక్రమం నిర్వహించి రైతులకు వివరించిన కలెక్టర్, ప్రకృతి వ్యవసాయాన్ని ఆశ్రయించి రైతులు ఆర్థికంగా ముందుకు సాగాలని దృఢ సంకల్పాన్ని



చేపట్టారు. ఈ కార్యక్రమం ద్వారా ప్రకృతి పద్ధతులపై రైతుల్లో అవగాహన పెరిగేలా చర్యలు చేపట్టారు. జిల్లో ప్రకృతి వ్యవసాయాన్ని ప్రోత్సహించే దిశగా ఇది కీలకంగా మారుతోంది. సహజ వనరుల వాడకంతో పాటు వ్యయాన్ని తగ్గించడంలో బయోచార్ కీలక పాత్ర పోషిస్తుందని కలెక్టర్ పేర్కొన్నారు.

**ప్రభుత్వ పాఠశాలల ఆధునీకరణ**

జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలు వసతి గృహాల్లో నెలకొన్న సమస్యలను తెలుసుకోవడానికి కలెక్టర్ స్వయంగా రాత్రి బస, ఆకస్మిక తనిఖీలు నిర్వహించి తానే స్వయంగా ప్రతి పాఠశాలలో ఉన్న సమస్యలను గుర్తించి వాటిని పరిష్కారానికి కావలసిన ప్రణాళికలను రూపొందించారు. జిల్లావ్యాప్తంగా ఉన్న అన్ని ప్రభుత్వ పాఠశాలల్లో విద్యార్థులు ప్రశాంతమైన వాతావరణంలో విద్యను అభ్యసించేందుకు కావలసిన అన్ని మౌలిక సదుపాయాలు కల్పించారు. విద్యార్థులకు అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించడానికి గాను జిల్లాలో మూడు యంగ్ ఇండియా ఇంటర్నేషనల్ ఇంటిగ్రేటెడ్ పాఠశాలను మంజూరు చేయడం లో కీలక పాత్ర పోషించారు.

**గిరిజన జిల్లాలో ఆరోగ్య రంగాన్ని మరింత మెరుగుపరిచే దిశగా అడుగులు**

మారుమూల గిరిజన ప్రాంతాల్లో ప్రజలకు సమగ్ర వైద్యం అందించేందుకు జిల్లా కలెక్టర్ తీవ్రంగా కృషి చేస్తున్నారు. ఇందులో భాగంగా ప్రభుత్వ ఆసుపత్రుల్లో ఆకస్మిక తనిఖీలు నిర్వహిస్తూ, అందుబాటులో ఉన్న వసతులపై సమీక్షలు చేపడుతున్నారు. వైద్య సేవల నాణ్యత మెరుగుపరచే దిశగా అవసరమైన ఆధునిక వైద్య పరికరాల సమకూర్పుపై దృష్టి సారించారు.

అత్యాధునిక సాంకేతిక పరికరాలు, డయాగ్నస్టిక్ సదుపాయాలు, వంద పడకల ఆసుపత్రుల నిర్మాణాలకు అనుమతులు,అత్యవసర వైద్యం కోసం అవసరమైన వాహనాలు వంటి సదుపాయాలను ఆసుపత్రులకు అందించేలా చర్యలు చేపట్టారు.ప్రతి ఒక్క రోగికి సరైన సేవలు అందేలా వైద్య సిబ్బందికి మార్గనిర్దేశం చేసి, పర్యవేక్షణ వ్యవస్థను బలోపేతం చేశారు.

జిల్లాలో ఆరోగ్య రంగాన్ని మరింత అభివృద్ధి పరచేందుకు కలెక్టర్ చూపుతున్న చొరవ గిరిజనులకు మెరుగైన ఆరోగ్య సంరక్షణను అందించేందుకు దోహదపడుతోంది.

**పర్యావరణ పరిరక్షణ – ఔషధ మొక్కలపై ప్రజలకు అవగాహన**

పర్యావరణ పరిరక్షణతో పాటు ప్రజల ఆరోగ్యాన్ని దృష్టిలో పెట్టుకుని ప్రత్యేక కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. ఈ కార్యాచరణలో భాగంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు, ప్రభుత్వ కళాశాలల్లో ఔషధ గుణాలు కలిగిన మొక్కలను నాటే కార్యక్రమాన్ని ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో తులసి, రణపాల, వెలగ, ఉసిరి వంటి ప్రజలకు ఉపయోగకరమైన మొక్కలు నాటేందుకు ఆదేశాలు జారీ చేశారు. పర్యావరణ పరిరక్షణ, కాలుష్య నివారణతో పాటు విద్యార్థులు, చిన్నారులకు ఆరోగ్య పరిరక్షణపై అవగాహన కల్పించేందుకే ఈ చర్యలు తీసుకున్నారు. ప్రతి విద్యాసంస్థలో క్రమంగా మొక్కలు నాటి, వాటి సంరక్షణకు విద్యార్థులను భాగస్వాములను చేయాలన్నది కలెక్టర్ ఉద్దేశం.విద్యార్థులకు ఔషధ మొక్కల గురించి అవగాహన కల్పించేందుకు గాను పాఠశాలల్లో సీడ్ బ్యాంకులను ఏర్పాటు చేసి విత్తనాల సేకరణ కార్యక్రమానికి శ్రీకారం చుట్టారు. దీనిలో భాగంగానే జిల్లావ్యాప్తంగా వనమహోత్సవంలో పెద్ద ఎత్తున ప్రజలకు ఉపయోగపడే మొక్కలను మాత్రమే నాటటానికి సిద్ధం చేస్తున్నారు. దీనివల్ల విద్యార్థుల్లో ప్రకృతి పట్ల ఆసక్తి పెరిగి, ఆచరణాత్మకంగా ప్రకృతి పరిరక్షణ పట్ల చొరవ పెరుగుతుందని కలెక్టర్ అభిప్రాయపడ్డారు.

ఈ కార్యక్రమం పర్యావరణ పరిరక్షణతో పాటు ఆరోగ్యభద్రతకు కూడా ఒక శుభ సంకేతంగా నిలుస్తుందని జిల్లా ప్రజలు అభినందిస్తున్నారు.

**జాతీయ గుర్తింపు దిశగా జిల్లా**

జిల్లాలో భౌగోళిక శాస్త్రం పై ఉన్న ప్రత్యేకతను దృష్టిలో ఉంచుకొని ప్రపంచంలోనే మూడవ ఎర్త్ సైన్స్ యూనివర్సిటీ జిల్లా భద్రాద్రి జిల్లాకు మంజూరు కావడం లో ఆయన తీసుకున్న చొరవ ప్రశంసనీయమైనది.ఇది భవిష్యత్తులో విద్యార్థులకు ప్రపంచ స్థాయిలో అవకాశాలు అందించేలా మారనున్నది.

**ఇంకుడు గుంతల ఉద్యమం – దేశం మొత్తం జిల్లా వైపు చూసేలా చేసింది**

కేవలం ఆదేశాలిచ్చే స్థాయిలో పరిమితం కాకుండా జిల్లా కలెక్టర్ స్వయంగా పలుగు పట్టి, మట్టి మోసి, ప్రజల మధ్య పనిచేయడం ద్వారా ఒక ఉదాహరణగా నిలిచారు. అధికారులే కాదు, ప్రజలందరూ కలెక్టర్ ఆదర్శాన్ని అనుసరించి, పెద్ద ఎత్తున ఇంకుడు గుంతల నిర్మాణంలో పాలుపంచుకున్నారు. ఈ ఉద్యమం గ్రామీణ ప్రాంతాల్లో నీటి నిల్వ సామర్థ్యాన్ని పెంచడమే కాకుండా, భవిష్యత్ తరాలకు నీటి భద్రత కల్పించే దిశగా పటిష్టమైన అడుగులు వేసింది.

ఈ ప్రజాప్రేరిత ఉద్యమం దేశవ్యాప్తంగా గుర్తింపు పొందింది. భద్రాద్రి జిల్లా ఇంకుడు గుంతల నిర్మాణంలో భద్రాద్రి మోడల్ గా నిలిచింది.

**పేదలకే ప్రభుత్వ సంక్షేమ పథకాల ఫలితం**

పేదల సంక్షేమాన్ని ప్రధాన లక్ష్యంగా తీసుకుని, ప్రభుత్వ పథకాలు అర్హులైన



ప్రతి పేద కుటుంబానికి అందేలా ప్రత్యేక కృషి చేశారు. ఆయన పర్యవేక్షణలో అన్ని సంక్షేమ పథకాల అమలు పారదర్శకంగా కొనసాగి, పథకాలు నేరుగా లబ్ధిదారులకు చేరేలా పటిష్టమైన వ్యవస్థను ఏర్పాటుచేశారు. గ్రామ స్థాయి నుండి జిల్లా స్థాయివరకు తనిఖీలు నిర్వహిస్తూ, పథకాల అమలు పురోగతిని స్వయంగా సమీక్షించారు. అన్ని పథకాల్లో అక్రమ లబ్ధిదారులను తొలగించి, అర్హులైన పేదల వివరాలను అప్‌డేట్ చేయడం ద్వారా వాస్తవంగా అవసరమైన వారికి మేలు చేకూరేలా చేశారు.

ప్రతి ఒక్క పథకంపై ప్రత్యేక దృష్టి పెట్టిన కలెక్టర్ , అధికారులతో నిరంతర పర్యవేక్షణ చేస్తూ సంక్షేమ పథకాల ఫలాలను నిస్వార్థంగా ప్రజలకు అందించారు. ఈ చర్యల ద్వారా ప్రభుత్వ సంక్షేమ పథకాలు ప్రజల జీవితాల్లో వాస్తవమైన మార్పులు తీసుకురావడంలో ముఖ్యపాత్ర పోషించారు.

**జిల్లాలో మట్టి ఇటుకలతో ప్రహరీ గోడల నిర్మాణం ప్రారంభం**

భద్రాద్రి కొత్తగూడెం జిల్లా అభివృద్ధిలో మరో వినూత్న అధ్యాయం ప్రారంభమైంది. పర్యావరణహితం,తక్కువ వ్యయంతో నిర్మాణాలు చేపట్టే దిశగా జిల్లాలో ప్రయోగాత్మకంగా మట్టి నుండి ఇటుకలు తయారీ చేపట్టారు. ఈ ఇటుకలను వినియోగించి కొన్ని ప్రహరీ గోడల నిర్మాణం విజయవంతంగా పూర్తి చేశారు. ఈ ప్రాజెక్టు తొలి దశ విజయవంతం కావడంతో, రానున్న సంవత్సరంలో జిల్లాలోని పలు ప్రభుత్వ పాఠశాలలకు మట్టి ఇటుకలతో ప్రహరీ గోడల నిర్మాణం చేపట్టేందుకు చర్యలు ప్రారంభమయ్యాయి. దీనివల్ల నిర్మాణ వ్యయం తగ్గుతుండగా, స్థానిక వనరులను వినియోగించడం ద్వారా ప్రజలకు ఉపాధి అవకాశాలు కలుగుతాయి. జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ముందుచూపుతో చేపట్టిన ఈ కార్యక్రమం పాఠశాలల భద్రత, సౌందర్యానికి తోడ్పడడమే కాకుండా పర్యావరణ పరిరక్షణకు ఉదాహరణగా నిలుస్తోంది. ఈ విధంగా, ప్రభుత్వ వనరులను సమర్థవంతంగా వినియోగిస్తూ, స్థానిక స్థాయిలో లభ్యమయ్యే మట్టిని సద్వినియోగం చేస్తూ, కొత్త తరం నిర్మాణాలకు మార్గం వేస్తూ జిల్లా మరో ముందడుగు వేసింది.

**గిరిజన సంస్కృతి చాటిన ఏరు ఫెస్టివల్**

జిల్లా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ ఆధ్వర్యంలో గిరిజనుల ఆచార వ్యవహారాలు, సాంస్కృతిక విలువలు ప్రపంచానికి పరిచయం చేసే విధంగా "ఏరు ఫెస్టివల్" ఘనంగా నిర్వహించారు. ఈ ఉత్సవం ద్వారా గిరిజన తెగల జీవన విధానాన్ని, పాటలు, నృత్యాలు, హస్త కళలు, సంప్రదాయ వంటకాలను ప్రదర్శించే అవకాశం లభించింది.

ఈ వేడుకలో స్థానిక గిరిజనులు తమ పరంపరాగత దుస్తుల్లో పాల్గొని, తమ ఆరాధ్య దేవతలకు ప్రత్యేక పూజలు నిర్వహించి, సాంప్రదాయ నృత్యాలతో ఆకట్టుకున్నారు. పర్యాటకులను ఆకర్షించేలా స్టాల్స్, ప్రదర్శన మండపాలు ఏర్పాటు చేయడం ద్వారా గిరిజన జీవన శైలి పై విశేష అవగాహన కలిగించారు.

కలెక్టర్ స్వయంగా ఈ కార్యక్రమంలో పాల్గొని, గిరిజనుల విలువైన ఆచారాలను విశ్వవ్యాప్తం చేయాలనే ఉద్దేశంతో ఈ ఉత్సవాన్ని నిర్వహించడం అభినందనీయం. జిల్లా స్థాయి నుండి జాతీయ స్థాయికి గిరిజన సంప్రదాయాలను తీసుకెళ్లే దిశగా ఇది ఒక ముందడుగుగా నిలిచింది. జిల్లా అభివృద్ధే లక్ష్యంగా నిరంతరంగా పని చేస్తూ, ప్రజల సమస్యలను అర్థం చేసుకొని వాటికి తక్షణమే పరిష్కారం చూపే విధంగా కలెక్టర్ జితేష్ వి. పాటిల్ విశేషంగా కృషి చేస్తున్నారు. ప్రతిరోజూ 24 గంటలూ అందుబాటులో ఉంటూ, అత్యవసరాలపై తక్షణ స్పందన, అధికార యంత్రాంగం పట్ల సమన్వయం, ప్రజల బాగుపై ప్రత్యేక శ్రద్ధను చూపుతున్నారు. ప్రభుత్వ పథకాల అమలులో పకడ్బందీ పర్యవేక్షణతో పాటు, ప్రతి శాఖ పనితీరును నిరంతరం సమీక్షిస్తూ జిల్లా అభివృద్ధిని నడిపిస్తున్నారు. గ్రామీణ ప్రాంతాల నుంచి పట్టణాల వరకు ప్రజల అభ్యర్థనలపై స్పందిస్తూ వారికి ప్రభుత్వం అందిస్తున్న సేవలు నేరుగా అందేలా చర్యలు తీసుకుంటున్నారు. ఈ విధంగా ప్రజల కోసం ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ, జిల్లాను సమగ్రంగా అభివృద్ధి చేసే దిశగా శ్రమిస్తున్న కలెక్టర్ ప్రజల మన్ననలు పొందుతున్నారు.



## ఘనంగా బిజెపి సంకల్పసభ

**ఎర్రుపాలెం,నవభూమి,జూన్15:** భారత దేశ ప్రదానిగా నరేంద్రమోడి 11 సంవత్స రాలు పదవీకాలం పూర్తయినసందర్భంగా ఆదివారం బిజెపినాయకులు సంకల్పసభ ను ఘనంగా నిర్వహించారు.ఎర్రుపాలెం మండల సంకల్పసభ మీనవోలుగ్రామంలో మండల అధ్యక్షుడు కొమ్మినేని కృష్ణారావు అధ్యక్షతనజరిగింది.ముఖ్యఅతిథిగాజిల్లా అధ్యక్షలు నెల్లూరు కోటేశ్వరరావుహాజర య్యారు.ఈసందర్భంగాఆయనమాట్లాడు భారతప్రధాని నరేంద్రమోడి నాయకత్వం లో ఆర్థికాభివృద్ధిలో భారతదేశం ప్రపంచ స్థాయిలో 4వ స్థానంలో నిలిచిందని వివ రిస్తూ ప్రధానమంత్రికి అభినందనలు తెలి పారు.ఎర్రుపాలెం మండలంలో సంకల్ప యాత్ర ఘనంగా నిర్వహించిన మండల కమిటీని ప్రత్యేకంగా అభినందించారు.ఈ కార్యక్రమంలో మండల ఇన్చార్జి జ్వాల నరసింహారావు,మధిర నియోజక వర్గ కన్వీనర్ ఏలూరి నాగేశ్వరరావు,రాష్ట్ర నాయకులు పెరుమాళ్ల విజయరాజు,జిల్లా నాయకులు మందడపు సుబ్బారావు, నూతక్కి నరసింహారావు,అనుమోలు సురేష్,దేవరకొండ కోటేశ్వరరావు,మండల ప్రధాన కార్యదర్శులు కత్తి రవి,లక్కిరెడ్డి కృష్ణారెడ్డి,ఉపాధ్యక్షుడు గరికపాటి పురు షోత్తం,కోశాధికారి మల్లికార్జునరావు,తది తర మండల నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## ఘనంగా ఉపముఖ్యమంత్రి భట్టి విక్రమార్క పుట్టినరోజు వేడుకలు



**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 15 :**మండల కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో డిప్యూటీ సీఎం మల్లుభట్టివిక్రమార్క 64వ జన్మదిన వేడుకలను మండలకాంగ్రెస్ పార్టీ అధ్యక్షు డు వేమిరెడ్డిసుధాకర్ రెడ్డిమధిర మార్కెట్ కమిటీ చైర్మన్ బండారు నరసింహారావుల ఆధ్వర్యంలో ఆదివారం నాయకులు,కార్య కర్తలు ఘనంగా నిర్వహించారు.వేడుకల్లో భాగంగా నాయకులు కేక్ కట్ చేసి భట్టి విక్రమార్కశుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ఎర్రుపాలెంలోని కరుణ అనాథ ఆశ్రమంలోవృద్ధులకు సుధాకర్ రెడ్డి, బండారు నరసింహారావు ఆధ్వర్యంలో పాలు,పండ్లు,స్వీట్లు పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఐలూరి వెంకటేశ్వర రెడ్డి, మహిళాఅధ్యక్షురాలు గంటా తిరుపతమ్మ ,బోగ్గుల గోవర్ధన్ రెడ్డి,చావా రామకృష్ణ, శీలంశ్రీనివాసరెడ్డి,అనుమోలు కృష్ణారావు, కడియం శ్రీనివాసరావు,పంబి సాంబశివ రావు,మూల్పూరి శ్రీనివాసరావు,పసుపు లేటి వెంకట నారాయణ,మల్లెల లక్ష్మణ రావు,రాజీవ్ గాంధీ,ప్రసాద్ రెడ్డి,తల్లపు నాగిరెడ్డి,షేక్ ఇస్మాల్,జానీబాషా,రాజేష్, దేవరకొండ శ్రీను,బాణావత్ శ్రీను,ఏడు కొండలు,చిరంజీవి,సగ్గుర్తి కిషోర్,భాస్కర్ తదితర నాయకులు,కార్యకర్తలు పాల్గొన్నారు.

## విద్యార్థుల భవిష్యత్తే.. రాష్ట్ర భవిష్యత్తు: భట్టి విక్రమార్క

**ఎల్‌బీనగర్-నవభూమి:** విద్యార్థుల భవిష్యత్తే రాష్ట్ర భవిష్యత్తు అని డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క వ్యాఖ్యానించారు. విద్య ద్వారానే మెరుగుపడ్డ తెలంగాణ నేడు ప్రపంచంతో పోటీ పడుతోందన్నారు. అందుకే విద్యారంగానికి ఎన్ని నిధులైనా ఖర్చు చేసేందుకు ప్రజా ప్రభుత్వం సిద్ధంగా ఉందని చెప్పారు. ఆదివారం హైదరాబాద్ సరూర్‌నగర్‌లోని విక్టోరియా మెమోరియల్ హోంలో అనాథ విద్యార్థుల నడుమ భట్టి తన పుట్టినరోజు వేడుకలను జరుపుకొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. రాష్ట్రంలోని ప్రతి విద్యార్థి ప్రపంచంతో పోటీపడేలా అంతర్జాతీయ ప్రమాణాలతో విద్యను అందించాలనే గొప్ప సంకల్పంతో యంగ్ ఇండియా ఇంటిగ్రేటెడ్ రెసిడెన్షియల్ స్కూళ్లను నిర్మిస్తున్నామన్నారు. ప్రతీ నియోజకవర్గంలో 25 ఎకరాల్లో రూ.200 కోట్లతో ఈ స్కూళ్లను ఏర్పాటు చేస్తున్నామని.. మొదటి విడతలో రూ.11,600 కోట్లతో 100 పాఠశాలలను నెలకొల్పుతామని చెప్పారు. ఎంతో విలువైన విక్టోరియా మెమోరియల్ రెసిడెన్షియల్ స్కూల్ స్థలాన్ని అన్యాక్రాంతం కాకుండా కాపాడతామన్నారు.

# పెద్దమ్మ తల్లిని అధిక సంఖ్యలో దర్శించుకున్న భక్తులు

**పాల్వంచ టౌన్ జూన్ 15 నవభూమి ప్రతినిధి:** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా పాల్వంచ మండలం కేశవాపురం- జగన్నాధపురం గ్రామంలో వెలిసియున్న శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో ఆదివారం సందర్భంగా అమ్మవారిని దర్శించుకునేందుకు భక్తులు అధిక సంఖ్యలో విచ్చేయడంతో ఆలయ ప్రాంగణం భక్తులతో కిటకిటలాడింది. ఉదయం నుండి పరిసర గ్రామాల నుండే కాక జిల్లా నలుమూలల నుండే కాక ఇతర జిల్లాల నుండి భక్తులు అత్యధిక సంఖ్యలో విచ్చేసినారు. తమను చల్లంగా చూడాలని వేడుకుంటూ బోనాలు సమర్పించారు. మరియు అన్నప్రా శనలు, వాహన పూజలు, తలనీలాలు, అమ్మవారికి ఒడి బియ్యం, చీరలు, కనుములు, తదితర మొక్కులను చెల్లించుకుని అమ్మవారిని దర్శించుకుని తీర్థప్రసాదములను స్వీకరించారు. భక్తులకు అవసరమైన ప్రత్యేక దర్శనమునకు క్యూలైన్లు, ఉచిత పులిహోర ప్రసాద వితరణ, మంచినీటి వసతి తదితర ఏర్పాట్లను దేవస్థానం కార్యనిర్వహణాధికారి ఎన్. రజనీకుమారి, పాలకమండలి చైర్మన్ బాలినేని నాగేశ్వరరావు, ధర్మకర్తలు చీకటి కార్తీక్, పెండ్లి రాంరెడ్డి, చెవుగాని పాపారావు, శనిగారపు శ్రీనివాసరావు, చెరుకూరి శేఖర్ బాబు, దుగ్గిరాల సుధాకర్ దేవస్థాన సిబ్బంది, పర్యవేక్షించారు.

**దేవాలయ ఆవరణలో నూతన గదుల నిర్మాణమునకు ఈ- టెండర్స్ ఆహ్వానం**

శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో నూతనంగా నిర్మాణం జరిగిన షాపింగ్ కాంప్లెక్స్ పై భాగంలో 12 గదులు నిర్మాణమునకు ఆన్ లైన్ లో http://tender.telangana.gov .in వెబ్ సైట్ నువ్వు దరఖాస్తు చేసుకోవాలన్నారు. బిడ్ డౌన్ లోడింగ్ ప్రారంభ తేదీ 14.06.2025 నుండి బిడ్ డౌన్ లోడింగ్ ముగింపు దరఖాస్తు దాఖలు తేదీ 30.06.2025 వరకు మాత్రమే ఉంటుందని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజినీ కుమారి తెలిపారు.

**20న ఆలయంలో టెండర్- కం- బహిరంగ వేలం**

శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో ఈనెల 20న శుక్రవారం ఉదయం11.00 గంటల నుండి దేవస్థానమునకు చెందిన రెండు ఏసీ ఫంక్షన్ హాల్స్ లీజు హక్కు కై దేవస్థాన కార్యాలయంలో తేదీ11.06.2025 నుండి తేదీ 20.06.2025 వరకు రూ2000/ చెల్లించి టెండర్ దాఖలు చేసుకోవాలన్నారు. కొత్త కాంప్లెక్స్ లోని షాపులను( 3)మూడు సంవత్సరాల కాల పరిమితికి, పాత కాంప్లెక్స్ లోని షాప్ నెంబర్-04, తలనీలాలు ప్రోగుచేసుకును, చీరలు ప్రోగు చేసుకునే లైసెన్స్ హక్కు, పూలు, పూల దండలు అమ్ముకొనుటకు, ఫోటోలు తీసుకునే హక్కు 11 నెలల కాల పరిమితికి లీజులు, లైసెన్స్ హక్కులు పొందుటకు దేవస్థానం తరపున ప్రోగు చేసిన చీరల అమ్మకము, పాత షాపు నెంబర్ -1 లోని బల్లలు, బొమ్మలు, ఇతర వస్తువుల అమ్మకమునకు, శ్రీ శివాలయములోని కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకునే లైసెన్స్ హక్కు తేదీ 21.06.2025 నుండి తేదీ19.10.2025 వరకు కాల పరిమితికి షీల్డ్ టెండర్ - కం- బహిరంగ వేలం నిర్వహించనున్నారు. తేదీ 02.06.2025 ఉదయం10.00 గంటల వరకు రూ 200 లు చెల్లించి షెడ్యూల్ పొందాలన్నారు. ఉదయం10.30 గంటలకు షెడ్యూల్ లో చూపబడిన విధంగా ధరవత్ డి.డి జతపరచి టెండర్ వేసి ఈ క్రింది విధంగా బహిరంగ వేలం పాటలో పాల్గొనాలన్నారు.



1) ఏసీ ఫంక్షన్ హాల్స్ లీజు హక్కు( హాల్ ఒక్కంటికి )- రూ.500,000
2) షాప్ నెంబర్ 4 పాత కాంప్లెక్స్ - రూ.50,000
3) కొత్త కాంప్లెక్స్ లోని షాప్ నెంబర్ -1,2,4, ( ఒక్కంటికి) -రూ.50,000
4) తలనీలాలు ప్రో గు చేసుకునే హక్కు- రూ.2,00,000
5) చీరలు ప్రోగు చేసుకునే హక్కు - రూ.2,00,000
6) ఆలయ ప్రాంగణంలో పూలదండలు అమ్ముకునే హక్కు-రూ.20,000
7) ఫోటోలు తీసుకునే హక్కు -రూ.20,000
8) పాత కాంప్లెక్స్ లోని షాప్ నెంబర్ -1 లోని బొమ్మలు, బల్లలు, ఇతర వస్తువులు - రూ.20,000
9) దేవస్థానం తరపున ప్రోగుచేసిన చీరల అమ్మకం-రూ.20,000
10) శ్రీ శివాలయములోని కొబ్బరి చిప్పలు ప్రోగు చేసుకునే హక్కు-రూ.1,00,000 బహిరంగ వేలంలో పాల్గొనాలన్నారు.

**28న ఆలయంలో షీల్డ్ కొటేషన్స్**

అదేవిధంగా శ్రీ కనకదుర్గ దేవస్థానం ( పెద్దమ్మ గుడి) లో శ్రీదేవి శరన్నవరాత్రులు ( దసరా) సందర్భంగా వివిధ వస్తువులు సప్లై/ ఏర్పాట్లు/ పనులు చేయుటకు షీల్డ్ కొటేషన్లు దేవస్థానం కార్యనిర్వాహణాధికారి కోరారు. 1) పెయింట్స్ ( పంచ రంగులు ) వేయుటకు లేబర్ చార్జీలు,2)సత్రాలు, ఇతర అవసరాల చోట్ల సున్నాలు వేయుటకు లేబర్ చార్జీలు,3) రుత్వికులు ఏర్పాటు,4) రుత్వికులకు వంటలు చేయుటకు,5) భక్తులు, దాతలకు వంటలు చేయుటకు, 6) డోలు సన్నాయి వాయిద్య కారుల ఏర్పాట్లు,7) దేవాలయాలు ఇతర చోట్ల లైటింగ్ వేయుటకు, లైటింగ్ బోర్డులు ఏర్పాట్లు,8) దేవాలయాలు ఇతర చోట్ల పూల అలంకరణ, పూలదండలు సప్లై,9) ఉత్సవాలు వాల్ పోస్టర్లు, బుక్స్, పాంప్లెట్స్, ప్రింటింగ్ వంటివి అవసరం ఉంటాయని, ఆసక్తి కలిగిన వారు దరఖాస్తులను తేదీ 28.06.2025 రోజున ఉదయం11.00 గంటల లోపు కార్యాలయంలో ఏర్పాటుచేసిన బాక్స్ లో వేయాలని అన్నారు. సదరు కొటేషన్లు అదే రోజు కొటేషన్ దాఖలు దారులు సమక్షంలో దేవస్థానం కార్యాలయంలో మధ్యాహ్నం12.00 12 గంటల వరకు తెరిచి కొటేషన్లు ఖరారు చేయనున్నారన్నారు. ఇతర వివరాలను ఫోన్ నెంబర్ 6303408458 లేదా దేవస్థాన కార్యాలయంలో సంప్రదించాలని దేవస్థాన కార్యనిర్వహణాధికారి ఎన్. రజిని కుమారి తెలిపారు.







## రైతునేస్తం వీడియో కాన్ఫరెన్స్‌ను రైతులు సద్వినియోగం చేసుకోవాలి

**ఎర్రుపాలెం,నవభూమి,జూన్ 15 :** రైతు నేస్తం కార్యక్రమంలో భాగంగా నేడు సోమవారం వీడియో కాన్ఫరెన్స్ ప్రారంభోత్సవ కార్యక్రమంలో మండల పరిధిలోని రైతులు పాల్గొని కార్యక్రమాన్ని విజయ వంతం చేయాలని తాసిల్దార్ మన్నె ఉషా శారద,ఏవో సాయి శివ ఆదివారం తెలిపారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి పర్సవల్‌గా హాజరై వీడియో కాన్ఫరెన్స్ ద్వారారైతులతోస్వయంగా మాట్లాడతారని తెలిపారు.ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వరరావు ఇతర మంత్రులు పర్సవల్ గా హాజరై వీడియో కాన్ఫరెన్స్ కార్యక్రమాన్ని ప్రారంభిస్తారని తెలిపారు.రైతు భరోసా వ్యవసాయ పెట్టుబడి సహాయ పథకం తదితర అంశాలపై రైతులకు ఈ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా రైతులకు వివరిస్తారని



తెలిపారు.రైతులు వీడియో కాన్ఫరెన్స్ యూనిట్స్ ఉన్న ఎర్రుపాలెం, మీనవోలు, జమలాపురం రైతువేదిక లలో మధ్యాహ్నం మూడు గంటల నుండిజరిగేఈ కార్యక్రమం లో పాల్గొని ప్రభుత్వం రైతులకుఅందిస్తున్న సేవలను తెలుసుకొని ప్రభుత్వ పథకాలను సద్వినియోగం చేసుకోవాలన్నారు.